సూర్య నేటి దినపత్రిక www.suryaa.com 18వ వసంతంలోకి.. www.suryaa.com
EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
4PM www.suryaa.com
బుధవారం
01-09-2025
పేజీలు: 02



## 500 లకే 16 లక్షల ఫ్లాట్..!

చౌటుప్పల్‌లో ఓ వ్యక్తి తన 66 గజాల ఇంటి స్థలాన్ని రూ.500 లక్కీ డ్రా కూపన్ ద్వారా విక్రయించేందుకు నిర్ణయించాడు. నవంబర్ 2న డ్రా తీయనున్నారు. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఓ వినూత్న ఆలోచన ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. రాంబ్రహ్మం అనే వ్యక్తి తన 66 గజాల స్థలాన్ని, దానిపై ఉన్న రేకుల గదిని సాధారణ విక్రయం కాకుండా లక్కీ డ్రా పద్ధతిలో అమ్మాలని నిర్ణయించుకున్నారు. మార్కెట్ విలువ ప్రకారం దాని ధర సుమారు రూ.16 లక్షలు. కానీ, ఒక్కో కూపన్ ధర రూ.500గా నిర్ణయించి 3,000 కూపన్లు ముద్రించారు. ఈ కూపన్లలో కొనుగోలు చేసిన వారిలో ఒకరికి నవంబర్ 2న లక్కీ డ్రా ద్వారా స్థలం లభించనుంది.

### తెలంగాణలో పింక్ బుక్ లేదు, రెడ్ బుక్ లేదు, బ్లూ బుక్ లేదు

# మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ మాత్రమే

తెలంగాణ రాష్ట్ర 6వ డీజీపీగా శివధర్రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం డీజీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అధికారికంగా బాధ్యతలు చేపట్టారాయన. ఈ సందర్భంగా తనను నియమించిన సీఎం రేంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ మీడియాతో మాట్లాడారు.. స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించడమే మా లక్ష్యం. మాకు బలమైన టీమ్ ఉంది. ఈ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నాం. ఎన్నికల భద్రత కోసం ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేస్తాం. టెక్నాలజీని మరింత సమర్థవంతగా వినియోగించుకుంటాం. మావోయిస్ట్ విధానాలు సక్సెస్ కాలేదు. ఆ విధానాలు ఆచరణలో విఫలం అయ్యాయి. పోరాట మార్గం వీడతామని గతంలో వాళ్లు లేఖలు రాశారు. అడవుల నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కణ్ణవండి. మావోయిస్టులను స్వచ్ఛందంగా లొంగిపోవాలని సూచిస్తున్నా, శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు అందరికీ ఉంటుంది. అలాగేని ఫేక్ న్యూస్, తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం కఠిన చర్యలే ఉంటాయి. సోషల్ మీడియాలో అడ్డదిడ్డంగా పోస్టులు పెడితే ఊరుకోక్కో. మాకు రెడ్ బుక్, పింక్ బుక్ ఉండదు.. మాదీ ఖాకీ బుక్ అని స్పష్టం చేశారాయన. ఈ సందర్భంగా పోలీస్ శాఖకు సహకరించాలని తెలంగాణ పౌరులను కోరారాయన. తెలంగాణ పోలీస్ శాఖలో 17 వేల ఖాళీలు ఉన్నాయన్న నూతన డిజీపీ.. వాటి నియామకంపై ఫోకస్ పెడతామని తెలిపారు.





## జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్

ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.





## భారీగా పెరిగిన బంగారం ధరలు


బంగారం ధరలు ఇవాళ భారీగా పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,200 పెరిగి రూ.1,18,640 పలుకుతోంది. దీనికి GST 3% కలిపితే గ్రాముకు రూ.12వేలకు పైనే ఉంటుంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,100 పెరిగి రూ.1,08,750కి చేరింది. మరోవైపు కేజీ వెండి ధర రూ.1,000 తగ్గి రూ.1,60,000కు చేరింది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో దాదాపు ఇవే ధరలు ఉండనున్నాయి.

## విడాకులు తీసుకున్న జీవీ ప్రకాష్, సైంధవి

తెలుగు సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాష్ కుమార్, ప్రముఖ గాయని సైంధవి ల 11 సంవత్సరాల వివాహ బంధానికి ముగింపు పడింది. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న విడాకుల ప్రక్రియ తాజాగా పూర్తయింది. పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్న ఈ దంపతులకు చెన్నై ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది.జీవీ ప్రకాష్, సైంధవి ఇద్దరూ స్కూల్ ఫ్రెండ్స్. స్కూల్ రోజుల నుంచే మొదలైన వీరి స్నేహం క్రమంగా ప్రేమగా మారింది. దాదాపు దశాబ్దం పాటు కొనసాగిన వీరి ప్రేమాయణం, పెద్దల అంగీకారంతో 2013లో పెళ్లి బంధంగా మారింది. వీరిద్దరూ కలిసి అనేక తమిళ, తెలుగు చిత్రాలలో పాటలు పాడారు, జీవీ ప్రకాష్ సంగీత దర్శకత్వంలో సైంధవి ఎన్నో విజయవంతమైన పాటలను అందించారు. పెళ్లయిన ఏడేళ్ల తర్వాత 2020లో వీరికి అన్వి అనే కుమార్తె జన్మించింది. కుమార్తె జన్మతో వారి కుటుంబం మరింత సంతోషంగా ఉంటుందని అభిమానులు భావించారు. అయితే, గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయి.వివాహ బంధంలో విభేదాలు తలెత్తడంతో, తమ మానసిక ప్రశాంతత కోసం, ఒకరిపై ఒకరు గౌరవం కాపాడుకుంటూనే విడిపోవడమే ఉత్తమమని ఈ జంట భావించింది. 2024 మే నెలలో ఈ జంట తాము విడిపోతున్నట్లు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటన అభిమానులకు, శ్రేయోభిలాషులకు షాక్‌నిచ్చింది. ఈ నిర్ణయం పూర్తిగా పరస్పర అంగీకారంతో తీసుకున్నామని, ఇతరుల ప్రమేయం ఇందులో లేదని సైంధవి స్పష్టం చేశారు. ని తర్వాత, జీవీ ప్రకాష్, సైంధవి ఇద్దరూ చెన్నై ఫ్యామిలీ కోర్టులో విడాకుల పిటిషన్‌ను దాఖలు చేశారు. న్యాయస్థానం ముందు హాజరై, తాము స్వచ్ఛందంగా విడిపోతున్నట్లు తెలియజేశారు. ఇటీవల దీనికి సంబంధించి కోర్టు తుది తీర్పును వెలువరించింది. వీరి అభ్యర్థనను మన్నించిన చెన్నై ఫ్యామిలీ కోర్టు వారికి అధికారికంగా విడాకులు మంజూరు చేసింది.



కుమార్తె భవిష్యత్తు, సంగీత సహకారం: విడాకుల తర్వాత తమ కుమార్తె అన్వి భవిష్యత్తుకు సంబంధించి కూడా ఈ జంట ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. కుమార్తె ఆలనాపాలనా విషయంలో జీవీ ప్రకాష్ ఎటువంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని సమాచారం.



## అల్కరాజ్‌దే జపాన్ ఓపెన్

ప్రపంచ నెంబర్ వన్ టెన్నిస్ క్రీడాకారుడు కార్లోస్ అల్కరాజ్ కెరీర్‌లో మరో ఏటీపీ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. టోక్యో వేదికగా జరిగిన జపాన్ ఓపెన్‌లో అతడు విజేతగా నిలిచాడు.మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో అల్కరాజ్.. 6-4, 6-4తో అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్‌ను ఓడించాడు. తద్వారా ఇటీవలే లేవర్ కప్‌లో ఫ్రిట్జ్ చేతిలో ఎదురైన ఓటమికి బదులుతీర్చుకున్నాడు. స్పెయిన్ కుర్రాడికి ఈ ఏడాది ఇది 8వ టైటిల్ కాగా కెరీర్‌లో 24వది కావడం విశేషం.

## సామాన్య ప్రజలకు షాకిచ్చిన ఆర్బీఐ

ప్రజలకు పెద్ద షాక్ ఇస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన MPC సమావేశంలో వరుసగా రెండవసారి తన పాలసీ రేటును తగ్గించకూడదని నిర్ణయించింది. ఆరుగురు ఆర్బీఐ సభ్యులలో ఐదుగురు రెపో రేటును తగ్గించడానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ప్రస్తుతం ఆర్బీఐ రెపో రేటు 5.50 శాతంగా ఉంది. గతంలో ఆగస్టులో కూడా తన పాలసీ రేటును మార్చలేదు ఆర్బీఐ. రెపో రేటులో 0.25 శాతం తగ్గింపుతో అందరినీ ఆశ్చర్యపరుస్తుందని చాలా మంది ఆర్థికవేత్తలు ఊహించారు. అయితే, అది జరగలేదు. ద్రవ్యోల్బణం, సుంకాల కారణంగా వృద్ధి తగ్గే అవకాశం ఉండటంతో సహా అనేక కారణాలు RBI ఎదుర్కొంది. ఇది రెపో రేటు కోతకు దారితీసి ఉండవచ్చు. అయితే రెపో రేటును తగ్గించకూడదనే నిర్ణయం వ్యూహాత్మకమైనదని నిపుణులు అంటున్నారు. దీనికి ఒక కారణం ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రేటు కోత వల్ల ఎటువంటి వృద్ధి ప్రయోజనాలు కనిపించడం లేదు. ఆర్బీఐ గవర్నర్ ప్రసంగం డిసెంబర్‌లో రేటు కోతను సూచించింది. RBI MPC ఈ సంవత్సరం ఇప్పటికే రెపో రేటును 1% తగ్గించింది. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్ల తగ్గింపులు చేయగా, జూన్‌లో 50 బేసిస్ పాయింట్ల రేటు కోత జరిగింది.



### నో ఎంట్రీ జోన్‌లోకి దూసుకెళ్లిన బస్సు..

## 13 మందికి గాయాలు

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో ప్రమాదం చోటు చేసుకుంది. నవరాత్రి విందు సందర్భంగా విధించిన నిషేధిత ప్రాంతంలోకి ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లింది. ఈ ఘటనలో అనేక మంది గాయపడ్డారు. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నవరాత్రి సందర్భంగా మంగళవారం రాత్రి సిహోరా పట్టణంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం జరుగుతున్న ప్రాంతంలో నో ఎంట్రీ జోన్‌గా ప్రకటించారు. అయితే, ఓ బస్సు నిషేధిత ప్రాంతంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 13 మంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.



## మాళివిక హాట్ బ్యూటీ

సౌత్ బ్యూటీ మాళవిక మోహన్ ట్రెడిషనల్ లుక్కులో అదరగొడుతోంది. పట్టుచీర, స్లీవ్ లెస్ బ్లౌజ్‌లో తన సొగసైన అందాలను చూపిస్తూ కుర్రాళ్ల చూపుల్ని తనవైపు ఆకర్షిస్తోంది. మాళవిక రీసెంట్‌గా చియాన్ విక్రమ్ తంగలాన్ సినిమాలో నెగిటివ్ రోల్‌లో యాక్ట్ చేసింది. అయితే ఆ సినిమా పెద్దగా హిట్ కాకపోవడంతో అమ్మడికి గుర్తింపు కరువైంది. మాళవిక లేటెస్ట్‌గా చేసిన ఫోటోషూట్‌లో నిజంగా అందాల భామగా కుర్రాళ్లను తెగ మురిపిస్తోంది. ప్రస్తుతం మాళవిక ప్రభాస్ పక్కన జోడి కట్టే ఛాన్స్ కొట్టేసింది. రాజా సాబ్ సినిమాలో ఫీమేల్ లీడ్ రోల్‌లో యాక్ట్ చేస్తోంది.ఎప్పుడూ హాట్ హాట్ స్టిల్స్, మోడ్రన్ డ్రెస్సుల్లో ఫోటోషూట్ చేసే మాళవిక ఈసారి సౌందర్యరాశిలా ..పెళ్లికూతురు గెటప్‌లో ముస్తాబై ఫోటోషూట్ చేసింది. ఇంత గ్లామర్ ఫోటోలు చూసి కుర్రవాళ్లు ఆమెకు ఎక్కడ పుట్టు మచ్చలు ఉన్నాయో కామెంట్ రూపంలో పోస్ట్ చేస్తున్నారు.



సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM


## మీ యాక్షన్‌కి నా రియాక్షన్ ఉంటుంది..
# పోలీసులకు మళ్లీ ఐ బోమ్మ సవాల్

తెలుగు సినిమా నిర్మాతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న పైరసీ వెబ్‌సైట్ iBomma మళ్లీ వార్తల్లో నిలిచింది. కొత్తగా విడుదలైన సినిమా థియేటర్‌లో అడుగుపెట్టగానే క్షణాల్లో ఇంటర్నెట్‌లో ప్రత్యక్షం కావడం, కొన్ని సందర్భాల్లో అయితే ఇంకా విడుదల కాని సినిమాలు కూడా లీక్ కావడం పరిశ్రమను కుదిపేస్తోంది. సినిమాలు లీక్ కాకుండా ఉండాలంటే నిర్మాతలు తాము అడిగినంత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, రిలీజ్‌కి ముందే బ్లాక్‌మెయిల్ చేసే సందర్భాలు కూడా చోటుచేసుకున్నాయని సమాచారం. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలు iBomma లక్ష్యంగా మారడం గమనార్హం. ఇటీవల మూడు రోజుల క్రితం, తెలంగాణ పోలీసులు పెద్ద ఎత్తున పైరసీ రాకెట్లను పట్టుకున్నారు. త్వరలోనే iBomma నిర్వాహకుడినీ అరెస్టు చేస్తామని స్పష్టంగా ప్రకటించారు.

అయితే అదే సమయంలో iBomma కౌంటర్ ఛాలెంజ్ చేస్తూ, పోలీసులను సూటి గా ప్రశ్నిస్తూ తాజాగా ఓ నోట్ రిలీజ్ చేయడం సంచలనంగా మారింది. ఆ పోస్టులో ఏముందంటే.. 'ఐ బొమ్మ మీద మీరు ఫోకస్ చేస్తే మేము ఎక్కడ ఫోకస్ చేయాలో అక్కడ చేస్తాం. డిస్ట్రిబ్యూటర్స్ కి ప్రింట్స్ అమ్మిన తరువాత మీరు ఎం పట్టనట్టు కెమెరా ప్రింట్స్ తీసిన వాళ్ళ మీద కాకుండా మీ OTT రెవిన్యూ కోసం ఆలోచిస్తూ మా మీద ఫోకస్ పెట్టారు.

1) హీరో లకు అంత రెమ్యూనిరేషన్ అవసరమా? అది మీ కొడుకు అయినా ఎవరు అయినా....

2) సినిమా ఇండస్ట్రీ లో చాలా మంది వున్నారు, వాళ్ళు ఎం


iBOMMA
NOTE
ఐ బొమ్మ మీద మీరు ఫోకస్ చేస్తే మేము ఎక్కడ ఫోకస్ చేయాలో అక్కడ చేస్తాం. డిస్ట్రిబ్యూటర్స్ కి ప్రింట్స్ అమ్మిన తరువాత మీరు ఎం పట్టనట్టు కెమెరా ప్రింట్స్ తీసిన వాళ్ళ మీద కాకుండా మీ OTT రెవిన్యూ కోసం ఆలోచిస్తూ మా మీద ఫోకస్ పెట్టారు.

1) హీరో లకు అంత రెమ్యూనిరేషన్ అవసరమా? అది మీ కొడుకు అయినా ఎవరు అయినా ...

2) సినిమా ఇండస్ట్రీ లో చాలా మంది వున్నారు, వాళ్ళు ఎం అయిపోతారు అని కబుర్లు చెప్పకండి... వాళ్ళకి మీరు ఇచ్చేఅమౌంట్ ఏ కూలి పని చేసిన వస్తాయి కానీ మీ హీరోకి హీరోయిన్ కి వస్తాయా.

3) సినిమా బడ్జెట్ లో ఎక్కువ శాతం రెమ్యూరురేషన్స్ మరియు విదేశాలలో షూటింగ్ లకు మరియు ట్రిప్స్ కి ఖర్చుపెడుతున్నారు, ప్రొడక్షన్ బాయ్స్ నుంచి లైట్ బాయ్స్ వరకు ఎంత ఖర్చుపెడుతున్నారు ? ఇండియా లో షూటింగ్ చేస్తే బడ్జెట్ తగ్గుతుంది కదా ? అక్కడ వాళ్ళకి ఉపాధి కలుగుతుంది కదా.

4) అనవసర బడ్జెట్ పెట్టి ఆ బడ్జెట్ రికావెర్రీ కి దానిని మా మీద రుద్ది ఎక్కువకి అమ్ముతున్నారు, డిస్ట్రిబ్యూటర్స్ అండ్ థియేటర్ ఓనర్స్ ఆ అమౌంట్ ని కలెక్ట్ చేసుకోవటానికి టికెట్ అమౌంట్ పెంచుతున్నారు, చివరికి మధ్యతరగతివాడే బాధపడుతున్నాడు.

మా వెబ్సైటు మీద ఫోకస్ చేయటం ఆపండి లేదంటే నేను మీ మీద ఫోకస్ చేయాల్సి వస్తుంది .

ఫస్ట్ వేరే కెమెరా ప్రింట్స్ రిలీజ్ చేసే వెబ్సైట్లు మీద మీ దృష్టి పెట్టండి. ఇబొమ్మ అన్నది సిగరేట్ నుంచి e -సిగరెట్ కు యూజర్స్ ని మళ్లించే ప్రక్రియ. మీ యాక్షన్ కి నా రియాక్షన్ ఉంటుంది.

ఈ మిడిల్ లో - వేరే ఏ హీరో కూడా (example: Vijay) టార్గెట్ అవ్వటం ఇష్టం లేదు, మేము స్వతహాగా వెబ్సైటు నుంచి తొలిగిస్తున్నాం, ఇప్పుడు ఇమ్మీడియేట్ డిలీట్ చేస్తే మీకు బయపడి లేదా మీరు తీయించినట్టు వుంటది అందుకే ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటల తరువాత తీసివేయాలని అనుకుంటున్నాం.

ఇబొమ్మ వాళ్ళు ఇండియా లో తీసివేసిన తరువాత వాళ్ళని రిక్వెస్ట్ చేసి టెక్నాలజీ షేర్ చేయాలని కోరము, దానికి వాళ్ళు కూడా ఒప్పుకున్నారు. ఇప్పుడు వాళ్ళు కూడా షేర్ చేయటం లేదు. మేము ibomma.net వళ్ళంత అంత మంచివాళ్లం కాదు. బురదలో రాయి వేయకండి... అది కూడా పెంట మీద అసలు వేయకండి.

మేము ఏ దేశం లో వున్నా భారత దేశం, అందులో తెలుగు వానికోసం ఆలోచిస్తాము.

(చావుకు భయపడని వాడు దేనికి భయపడడు - There's nothing more dangerous than a man who has nothing to loose.)

అయిపోతారు అని కబుర్లు చెప్పకండి.. వాళ్ళకి మీరు ఇచ్చే అమౌంట్ ఏ కూలి పని చేసిన వస్తాయి కానీ మీ హీరోకి హీరోయిన్ కి వస్తాయా.

3) సినిమా బడ్జెట్ లో ఎక్కువ శాతం రెమ్యూరు రేషన్స్ మరియు విదేశాలలో షూటింగ్ లకు మరియు ట్రిప్స్ కి ఖర్చుపెడుతున్నారు. ప్రొడక్షన్ బాయ్స్ నుంచి లైట్ బాయ్స్ వరకు ఎంత ఖర్చుపెడుతున్నారు? ఇండియా లో షూటింగ్ చేస్తే బడ్జెట్ తగ్గుతుంది. కదా? అక్కడ వాళ్ళకి ఉపాధి కలుగుతుంది కదా.

4) అనవసర బడ్జెట్ పెట్టి ఆ బడ్జెట్ రికావరీకి దానిని మా మీద రుద్ది ఎక్కువకి అమ్ముతున్నారు. డిస్ట్రిబ్యూటర్స్ అండ్ థియేటర్ ఓనర్స్ ఆ అమౌంట్ ని కలెక్ట్ చేసుకోవటానికి టికెట్ అమౌంట్ పెంచుతున్నారు.. చివరికి మధ్యతరగతి వాడే బాధ పడుతున్నాడు. మా వెబ్సైటు మీద ఫోకస్ చేయటం ఆపండి లేదంటే నేను మీ మీద ఫోకస్ చేయాల్సి వస్తుంది. ఫస్ట్ వేరే కెమెరా ప్రింట్స్ రిలీజ్ చేసే వెబ్సైట్ల మీద మీ దృష్టి పెట్టండి. ఇబొమ్మ అన్నది సిగరేట్ నుంచి e -సిగిరెట్ కు యూజర్స్ ని మళ్లించే ప్రక్రియ. మీ యాక్షన్ కి నా రియాక్షన్ ఉంటుంది. ఈ మిడిల్ లో వేరే ఏ హీరో కూడా (example: Vijay) టార్గెట్ అవ్వటం ఇష్టం లేదు. మేము స్వతహాగా వెబ్సైటు నుంచి తొలిగిస్తున్నాం, ఇప్పడు ఇమ్మీడియేట్ డిలీట్ చేస్తే మీకు బయపడి లేదా మీరు తీయించినట్టు వుంటది అందుకే ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటల తరువాత తీసివేయాలని అనుకుంటున్నాం. ఇబొమ్మ వాళ్ళు ఇండియాలో తీసివేసిన తరువాత వాళ్ళని రిక్వెస్ట్ చేసి టెక్నాలజీ షేర్ చేయాలని కోరము, దానికి వాళ్ళు కూడా ఒప్పుకున్నారు. ఇప్పడు వాళ్ళు కూడా షేర్ చేయటం లేదు. మేము ibomma.net వళ్ళంత అంత మంచివాల్లం కాదు. బురదలో రాయి వేయకండి... అది కూడా పెంట మీద అసలు వేయకండి.. మేము ఏ దేశం లో వున్నా భారత దేశం, అందులో తెలుగు వానికోసం ఆలోచిస్తాము. (చావుకు భయపడని వాడు దేనికి భయపడడు- There's nothing more dangerous than a man who has nothing to loose)భ అంటూ ఐ బొమ్మ టీం తమ పోస్టులో వ్రాసుకొచ్చారు. దీనిని అంతా చూస్తుంటే .. ఎంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఉపయోగించి తెలంగాణ పోలీస్ సైబర్ నేరస్థుల ఆట కట్టించి పేరు గడిస్తూ ది బెస్ట్ పోలీస్ అని పేరు తెచ్చుకుంటుంటే .. ఇప్పుడు ఐ బొమ్మ వాళ్లనే ఎదురిస్తూ కొత్త సవాల్లను విసురుతుంది. మరి వీళ్ల ఆటను పోలీసులు ఎలా కట్టిస్తారో ఎదురు చూడాలి.



## రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి

పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం మేరకు.. ముజఫర్‌నగర్‌లోని టిటావి ప్రాంతంలోని పానిపట్-ఖాతిమా రహదారిపై ఉన్న ధాబా వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురుఈ ప్రమాదంలో మరణించారు.


# మంత్రి కుమార్తె పొలిటికల్ ఎంట్రీ?

తెలంగాణ రాజకీయాల్లో మరో వారసత్వ రాజకీయం..? మంత్రి కుమార్తె డైరెక్ట్ ఎంట్రీ సిద్ధమా?తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర అభివృద్ధి చోటుచేసుకుంటోంది. మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిష ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా రాజకీయ అరంగేట్రం చేయబోతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఆమె పేరు చర్చల్లో ఉండటం, స్థానికంగా రాజకీయ ఉత్సాహాన్ని పెంచుతోంది.ఈసారి సంగారెడ్డి జెడ్పీ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ కావడంతో, అదే కోటాకు చెందిన నేతల్లో ఊపిరి పీల్చుకున్న వారు ఉన్నారు. ఇదే సమయంలో, ఇతర సామాజిక వర్గాల నేతలు మాత్రం తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇప్పటికే తాము పదవికి చేరుకున్నట్టేనని భావించిన పలువురు ఆశావహుల కలలపై ఈ రిజర్వేషన్ నీళ్లు చల్లినట్టు అయింది.ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో దామోదర రాజనర్సింహ గెలుపులో కీలకంగా వ్యవహరించిన త్రిష, తండ్రికి మద్దతుగా ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. యువత, మహిళా ఓటర్లలో ఆమెకు మంచి క్రేజ్ ఉందన్నది లోకల్ టాక్. ఈ పరిణామాల నేపథ్యంలో ఆమెకు రాజకీయంగా బలమైన అవకాశమొచ్చినట్టు భావిస్తున్నారు.తాజా సమాచారం మేరకు, త్రిష చౌటకూర్ లేదా మునిపల్లి జెడ్పీటీసీ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఉంది. ఇవి కాంగ్రెస్ బలమైన మండలాలుగా పరిగణించబడుతున్నాయి. అందుకే గెలుపు అవకాశాలపై పెద్దగా సందేహం లేదు అనే అభిప్రాయం దామోదర శిబిరంలో స్పష్టంగా కనిపిస్తోంది.సంగారెడ్డి జిల్లాలో మొత్తం 26 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. అందులో



13 స్థానాల్లో విజయం సాధించిన పార్టీకి చైర్మన్ పదవి దక్కుతుంది. అందోల్ నియోజకవర్గంలో 6 మండలాలు ఉండటంతో, అక్కడి నుంచి పోటీ చేసే అభ్యర్థికి సానుకూలతగా మారే అవకాశాలు ఉన్నాయి.మొత్తంగా జిల్లా వ్యాప్తంగా చౌటకూర్, మునిపల్లి, మనూరు, సంగారెడ్డి, కొండాపూర్, జహీరాబాద్ —— మొత్తం ఆరు జెడ్పీటీసీ స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ అయ్యాయి. వీటిలో విజయం సాధించే వ్యక్తికే చైర్మన్ పీఠం దక్కే అవకాశం ఉంది.ఇక, త్రిష బరిలోకి దిగే విషయం తార్సీగా మారడంతో, ఈసారి జిల్లా స్థాయిలో స్థానిక ఎన్నికలు హాట్ టాపిక్‌గా మారే అవకాశం ఉంది. మిగిలిన కొన్ని కుటుంబాలు కూడా తమ వారసులను బరిలోకి దించేందుకు ప్రయత్నించినా, రిజర్వేషన్ల మార్పుతో పరిస్థితులు అనుకూలించలేదు. ఈ క్రమంలో త్రిషకు మార్గం క్లియర్ అయ్యిందని కాంగ్రెస్ వర్గాల్లో అంచనాలు వినిపిస్తున్నాయి.

## డ్వాక్రా గ్రూపుల్లో విద్య, వివాహాలకు రూ.1 లక్ష రుణం: చంద్రబాబు



ప్రభుత్వం డ్వాక్రా సంఘాల్లోని మహిళల కోసం రెండు కొత్త పథకాలను అమలు చేయనుంది. ఈ పథకాలు మరో పది రోజుల్లో అమలులోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ పథకాల కింద, కనీసం ఆరు నెలలుగా సంఘంలో సభ్యులుగా ఉండి, రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్న మహిళలు అర్హులు. విద్యార్థినులు చదువుల కోసం రూ.10 వేల నుంచి రూ.1 లక్ష వరకు 4% వడ్డీతో, 48 నెలల వాయిదాలలో రుణం పొందవచ్చు. అలాగే, డ్వాక్రా మహిళల కుమార్తెల వివాహాలకు కూడా రూ.10 వేల నుంచి రూ.1 లక్ష వరకు 4% వడ్డీతో రుణం లభిస్తుంది.




## బోల్డ్ లుక్, డాన్స్‌తో రష్మిక మందన్న

పాన్ ఇండియా హిట్లతో దూసుకుపోతున్న రష్మిక మందన్న చేస్తున్న మరో డైరెక్ట్ హిందీ చిత్రం "థామా". ఈ చిత్రం నుండి ఒక సాంగ్ ను విడుదల చేసింది టీం. ఆయుష్మాన్ ఖురానా హీరోగా చేస్తున్న ఈ చిత్రం ట్రైలర్ ఇప్పటికే రిలీజై ఆకట్టుకుంది. రొమాంటిక్ హారర్ కామెడీ జానర్ లో తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 21 న విడుదలకు రంగం సిద్ధం చేసుకుంది. ఇప్పటికే రిలీజయిన ట్రైలర్లో చాలా సీరియస్ లుక్ లో కనిపించిన రష్మిక ఈ పాటలో మాత్రం యూత్ కి నచ్చేలా కనిపించి మైమరపిస్తుంది. SOME LOVE STORIES BL **D FOREVER అంటూ రిలీజయిన ఈ లవ్ సాంగ్ ఆకట్టుకునేలా ఉంది. రష్మిక మందన్న మాత్రం తన అందచందాలతో అదరగొట్టేసింది. ఈ సాంగ్ లో రష్మికను చూస్తే యూత్ గుండెల్లో గుడి కట్టెయ్యటం ఖాయం...సాం గ్ విషయానికి వస్తే రష్మిక ఈ మధ్యకాలం లో ఇంత బోల్డ్ గా కనిపించడం ఇదే తొలిసారి అనుకోవచ్చు. డాన్స్ కూడా అదరగొట్టింది. పాట చూసే ప్రేక్షకుల గుండెలకు గుచ్చుకునేలా బోల్డ్ లుక్స్ తో మైమరిపించింది.

## గ్రామ సర్పంచ్‌గా పోటీ చేయాలి అనుకుంటున్నారా?
# ఉండాల్సిన అర్హతలు ఇవే..

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణీకుముది సోమవారం ఈ షెడ్యూల్‌ను ప్రకటించారు.ఈసారి మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మండల, జిల్లా పరిషత్‌ల తొలి విడత ఎన్నికలు అక్టోబర్ 23న,రెండో విడత అక్టోబర్ 27న జరుగుతాయి.గ్రామ పంచాయతీ ఎన్నికలు

మొదటి దశ — అక్టోబర్ 31
రెండో దశ — నవంబర్ 4
మూడో దశ — నవంబర్ 8న జరుగుతాయి.

ఈ సారి యువతలో సర్పంచ్ పదవి పై ఆసక్తి పెరిగింది. అయితే, సర్పంచ్‌గా పోటీ చేయాలంటే ఏయే అర్హతలు అవసరమో తెలుసుకోవాలి.

★సర్పంచ్‌గా పోటీ చేయాలంటే ఉండాల్సిన అర్హతలు:
-అభ్యర్థి అందే గ్రామ పంచాయతీ పరిధిలో స్థానికుడిగా ఉండాలి.
-వారి పేరు ఆ గ్రామ పంచాయతీ ఓటరు లిస్ట్‌లో తప్పనిసరిగా ఉండాలి.
-నామినేషన్ వేయే సమయానికి అభ్యర్థి వయస్సు కనీసం 21 సంవత్సరాలు నిండి ఉండాలి.
-ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు జనరల్ కేటగిరీలో కూడా పోటీ చేయొచ్చు.
-మహిళలు రిజర్వ్ చేయబడిన స్థానాలతో పాటు, తాము చెందిన కేటగిరీలో జనరల్ స్థానాల్లో కూడా పోటీ చేసేందుకు అర్హులు.

★ అనర్హతలుగా పరిగణించే పరిస్థితులు:
-గ్రామ సేవకులు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల అడ్డగోలు ఉద్యోగులు పోటీ చేయలేరు.
-చట్టపరంగా ఏర్పాటు చేసిన ఏదైనా సంస్థలో ఉద్యోగం చేసే వారు అనర్హులు.
-నేరం చేసి శిక్ష అనుభవించిన వారు, అలాగే శిక్ష పూర్తయ్యి 5 సంవత్సరాలు గడవని వారు కూడా పోటీ చేయలేరు.
-మతిస్థిమితం లేని వారు, అలాగే బధిరులు మరియు మూగవారు కూడా అర్హులే కాదు.




-పౌరహక్కుల పరిరక్షణ చట్టం, 1955 కింద శిక్షపడిన వారు పోటీ చేయలేరు.
-దివాళా ప్రకటించిన వ్యక్తులు, లేదా రుణమాఫీ పొందని దివాళాదారులు అనర్హులు.